నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం । 1 । మే । 2024 । పేజీలు : 10



## బీజేపీ , బిఆర్ఎస్ వాళ్ళు ఊర్లకు వస్తె వాళ్ళు చేసిన పనులు అడగండి

ములకనూరులో భారీ ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు

కాంగ్రెస్ పార్టీలో చేరిన పలు పార్టీల నేతలు

దున్నబోతుకు గడ్డి వేసి బర్రెకి పాలు పిండితే రావు

మంత్రి పొన్నం ప్రభాకర్



2 లో

# బిజెపి అధికారంలోకి వస్తే
# రిజర్వేషన్లు రద్దు చేస్తుంది

చంద్రశేఖర రావు ఆత్మ మోడీని ఆవహించింది

భాజపా ఢిల్లీ సుల్తాన్‌లను గద్దదించాల్సిందే

ఇండియా కూటమి గెలిపించాలి

రాహుల్ గాంధీని ప్రధాని చేయాలి

జన జాతర సభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి (రేగొండ) ఏప్రిల్ 30 మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీని మళ్లీ అధికారంలోకి తెస్తే ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ జన జాతర భారీ బహిరంగ సభను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై ప్రసంగించారు. పది సంవత్సరాలు పరిపాలించిన తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అక్రమ కేసులు పెట్టి కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టి అధికారంలోకి మిగతా 2లో..





## పరిపాలన వైపు అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



ములుగు జిల్లా అభివృద్ధిలో వెనక్కి పోయేది లేదు

ములుగు జిల్లాను తరలించడం పూర్తి దుష్ప్రచారం

పోరాటాల ద్వారా సాధించుకున్న ములుగు జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం

రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఫలాలు అభివృద్ధి

రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

8 లో

## 95.99 శాతం జిల్లాలో టెన్త్ ఉత్తీర్ణత
## రాష్ట్రంలో 10వ స్థానం

8 లో



# బిజెపి అధికారంలోకి వస్తే
# రిజర్వేషన్లు రద్దు చేస్తుంది





మొదటి పేజీ తరువాయి..

వచ్చామని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన జయశంకర్ సార్ పరకాల నియోజకవర్గం లోనే ఉన్నారు. 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా కెసిఆర్ జయశంకర్ సార్ ను స్మరించలేదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన ఆ రోజే అక్కంపేట గ్రామాన్ని జయశంకర్ సార్ జ్ఞాపకార్థంగా రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. టిఆర్ఎస్ బిజెపి రెండు పార్టీలు ఒకటేనని, బిజెపి అభ్యర్థులను గెలిపించడం కోసం అమాయకులను బిఆర్ఎస్ అభ్యర్థులుగా బరిలో దించారని అన్నారు. బిఆర్ఎస్ కు ఓటేస్తే బిజెపికి ఓటు వేసినట్టేనని ఆ ఓటు మునిగిపోతుందని అన్నారు. ఖమ్మం మీటింగ్ లో కెసిఆర్ టిఆర్ఎస్కు 12 సీట్లు వస్తాయని దేశంలో హంగు ప్రభుత్వం వస్తే నామ నాగేశ్వరరావు ముఖ్యమంత్రి అయితాడని చెప్పడం అర్థంలేనిదని అన్నారు. ఆయన మాటలు చూస్తే బిజెపితో టిఆర్ఎస్ అంతర్గత ఒప్పందం చేసుకున్నట్లు స్పష్టమవుతుందని



అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో కార్యకర్తల బాధ్యత తీయలేదని అన్నారు. జరగబోయే ఫైనల్స్ లో మోదిని ఓడించి కాంగ్రెస్ జెండా ఎగరేయాలని అన్నారు. వరంగల్ కు ఔటర్ రింగ్ రోడ్డు రాలేదని, రావలసిన ఎయిర్పోర్టును మోడీ అడ్డుకున్నారని ప్రశ్నిస్తే నాపై అక్రమ కేసులు పెట్టారని అన్నారు. కెసిఆర్ ఆత్మ మోడీని ఆవహించిందని ఉద్యమాలు చేస్తే అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. మీరు నా వెంట ఉంటే పోరాటాలు చేస్తానని అన్నారు. గుజరాత్ పెత్తనమా తెలంగాణ పౌరుషమా అని బిజెపి నాయకులకు సవాల్ విసిరారు. ఈ ఎన్నికలు గుజరాత్ పెత్తనానికి తెలంగాణ పౌరుషానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు అని పేర్కొన్నారు. ఢిల్లీ పోలీసులను కాదు సరిహద్దుల్లో సైనికులం తెచ్చుకో భయపడేది లేదని అన్నారు. బిజెపిని గెలిపిస్తే రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లను రద్దు చేయాలని కుట్ర పన్నుతున్నారని అన్నారు. రిజర్వేషన్లను తెచ్చింది కాంగ్రెస్ పార్టీ నేనని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ ముఖ్యమంత్రి కి బీసీ జన గణన చేసి నిధులు కేటాయించి, రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని అన్నారు. బిజెపితో చీకటి ఒప్పందం చేసుకున్న కేసీఆర్ ఎన్నికల తర్వాత బిజెపితో పొత్తు పెట్టుకోబోతున్నాడని అన్నారు. వరంగల్ అభివృద్ధి జరగాలంటే కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని, రెండు లక్షల మెజార్టీని ఇవ్వాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, దానసరి అనసూయ, శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నాగరాజు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మాజీ మేయర్ స్వర్ణక్క, కూడా చైర్మన్ ఎన్నికల వెంకట్రాంరెడ్డి, ట్రేడ్ యూనియన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, సిపిఐ కేంద్ర కమిటీ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దోమ్మటి సాంబయ్య, ఓబీసీ సెల్ జాతీయ చైర్మన్ కత్తి వెంకటస్వామి తది తరులు పాల్గొన్నారు.

# పరిపాలన వైపు అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

భీమదేవరపల్లి ఏప్రిల్ 30 సూర్య మేజర్ మేజర్ న్యూస్ హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ ,కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు , ఇతర ముఖ్య నేతలు... మంగళవారం మండలం లోని ములకనూరు లో భారీ ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు..అనంతరం ములకనూర్ చౌరస్తా లో జరిగిన కార్నర్ మీటింగ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన పలు పార్టీల నేతలు.. ఈ సందర్భంగామంత్రి పొన్నం ప్రభాకర్ , పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేంద్రరావు మాట్లాడుతూ మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలి చాల రాజేందర్ రావు ని గెలిపించండి అని అన్నారు. మీ అందరి ఆశీర్వాదం తో హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలిచా..మంత్రిని అయ్యాను..మరింతగా ఈ నియోజకవర్గానికి మీ సమస్యలు అన్ని పరిష్కారం చేసి మీ అందరికీ మంచి జరగాలంటే నా చేతులు మరింత బలపరచండి ..మరోసారి పార్లమెంట్ అభ్యర్థి గెలిపిస్తే డిల్లి నుండి ఎది అంటే అది తీసుకురావచ్చు ..గతంలో ఎంపిగా చేశా.. అనేకమైన కార్యక్రమాల్లో పొన్నం ప్రభాకర్ అంటే పార్లమెంట్ సభ్యుడు గా ప్రతి పల్లె పల్లె కి తిరిగా .నా తరువాత వినోద్ కుమార్,బండి సంజయ్ ఎంపిగా వచ్చారు..ముల్కనూర్ అంబేద్కర్ సాక్షిగా అడుగుతున్న మీరు ఈ నియోజకవర్గానికి..ఈ మండలానికి ఏం చేశారో అంబేద్కర్ సాక్షిగా చర్చ చేయడానికి సిద్దమా...?భీమదేవర మండలంలో అభివృద్ధి పై ఏ గ్రామానికి సంబంధించి అయినా సరే చర్చ చేయడానికి సిద్ధం..రాబోయే కాలంలో మీ ఆశీర్వాదంతో గౌరవెల్లి రిజర్వాయర్ పూర్తి చేస్తాం..దేవాదుల పనులు పూర్తి చేస్తాం .ప్రతి ఊరుకు కాలువల ద్వారా ప్రతి పొలానికి నీళ్ళు అందించే బాధ్యత నాది..నాకు సహకరంగా ఎంపి నీ గెలిపించాలని కోరుతున్న అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత చేసిన కార్యక్రమాలు ఊర్లలో గల్లా ఎగరేసి చెప్పండి..బీజేపీ , బిఆర్ఎస్ వాళ్ళు ఉర్లకు వస్తె వాళ్ళు చేసిన పనులు అడగండి .2004-14 మధ్య వైఎస్ఆర్ హయంలో ప్రతి హామీ అమలు చేశాం.ఉచిత విద్యుత్ ఇచ్చాం ,రైతు రుణమాఫీ ఇచ్చాం,ఫీజురీయింబర్స్మెంట్, ఆరోగ్య శ్రీ ప్రతి హామీ అమలు చేశాం .మళ్ళీ 2023 లో అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు గ్యారంటీలో 5 హామీలు అమలు చేశాం..ప్రభుత్వం వచ్చిన 48 గంటల్లో మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం అందిస్తున్నాం..నేను ఆరోజు హామీ ఇచ్చా..మీ బిడ్డ గెలిస్తే తెలంగాణ మొత్తంలో ఇక్కడకి వెళ్ళిన ఉచితంగా బస్సు ప్రయాణం చేసే సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పాం. 1200 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ నీ 500 కి ఇస్తున్నాం..2004- 14 మధ్య ఎలాంటి హామీలు అమలు చేశామో ఇప్పుడు కూడా అమలు చేస్తున్నాం..మీకు 500 కి గ్యాస్ సిలిండర్ రాకపోతే తహసిల్దార్ ఆఫీస్ కి వెళ్లి పిర్యాదు చేయండి.. మీకు సిలిండర్ ఇప్పించే బాధ్యత నాది..200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం..డబుల్ బెడ్రూమ్ లు రాలేదు ..కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేస్తున్నాం.. ఇందిరమ్మ ఇళ్ల పేరు మీద 5 లక్షలు ఇస్తాం..ఇల్లు లేని వారికి మొదటి దశ లో ఇళ్లు మంజూరు చేస్తున్నాం..గత ప్రభుత్వం పిల్లలకు పెళ్ళిలు అయి పిల్లలు పుట్టిన రేషన్ కార్డులు ఇవ్వలేదు..కాంగ్రెస్ పార్టీ రాగానే రేషన్ కార్డులు ఇస్తున్నాం..అర్హులందరికీ పెన్షన్ లు ఇస్తాం..4000 పెన్షన్ ఇస్తాం.. పెన్షన్ రనివారికి కొత్తగా పెన్షన్ ఇస్తాం..దున్నబోతుకు గడ్డి వేసి బర్రె కి పాలు పిండితే రావు.. బీజేపీ , బిఆర్ఎస్ లకు ఓటు వేస్తే లాభం లేదు..కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయండి... గెలిపించండి.ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తాం.వర్షాకాలం పంటలోపు 500 బోనస్ ఇస్తాం..ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించాం..ఇప్పటికీ 30000 ఉద్యోగాలు భర్తీ చేశాం..నరేంద్ర మోడీ బీజేపీ 400 సీట్లు అడుగుతుంది.. బీజేపీ మళ్ళీ వస్తె రిజర్వేషన్లు తొలగిస్తారు .ఎస్సి ఎస్టీ బీసీ లు ఆలోచించాలి .ఒకసారి ఆలోచించండి.. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది..రిజర్వేషన్లు తీసేసి అదానీ అంబానీ లకి అప్పగిస్తారు..కాంగ్రెస్ వస్తె మోడీ అర్బన్ నక్సలిజం వస్తది అంటున్నారు. ప్రధాని దిక్కుమాలిన మాటలు మాట్లాడుతున్నారు..అమిత్షా మాట్లాడిన మాటలు వక్రీకరించారని ..ముఖ్యమంత్రి కి నోటీసులు ఇచ్చి అరెస్టు చెపించాల్ని బెదిరిస్తున్నారు.మీ బీజేపీ ప్రభుత్వానికి దమ్మొంటే అరెస్టు చేసి చూపించండి.మీ బీజేపీ ఐటి సెల్ అమిత్ మాల్యా వందల ఫేక్ పోస్టులు పెడితే పిర్యాదు చేస్తే ఒక్కసారైనా చర్య అయిన తీసుకున్నారా.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ,మల్లికార్జున ఖర్గే,ప్రియాంక గాంధీ లపై అనేక దొంగ వీడియోలు పెడితే ఒక్క చర్య అయినా తీసుకున్నారా.అమిత్ షా పై ఒక్క వీడియో వస్తె బయపడుతున్నారు..దేశంలో కులం మతం ప్రాంతం అనేది అగ్గి.. మీరు రిజర్వేషన్లు తీసేస్తారు.మీరు వస్తె రిజర్వేషన్లు తొలగిస్తారని ఉత్తర భారతదేశం నుండి దక్షిణం వరకు తెలిసే ..మీ సీట్ల గ్రాఫ్ పడిపోయిందని బయపడుతున్నారు.కాంగ్రెస్ వస్తె మీ ఆస్తులు ముస్లింలకు పంచితరని అబద్ధాలు ఆడుతున్నారు.. 50 ఏళ్లలో ఎప్పుడైన ఆస్తులు గుంజుకున్నామా. .కాంగ్రెస్ పార్టీ మంగళ సూత్రాలు తెంపలే..మంగళ సూత్రాలు నిల్వడానికి చూసింది..ప్రధాన మంత్రి స్థాయి ఇలా దిగజారి మాట్లాడుతున్నారు .వినోద్



రావు ఐపోయారు..పోటీలో లేరు..బీజేపీ అభ్యర్థి మతం పేరుతో పిల్లలను రెచ్చగొడుతున్నాడు ,హిందువు అంటున్నాడు .గుడిలో దేవుడు ఉండాలి గుండెల్లో భక్తి ఉండాలి..రాముడి ఫోటో పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారు.మీ అభివృద్ధి కార్యక్రమాలు చేసినవి చెప్పాలి గాని ఫోటో పెట్టీ ఓట్లు అడుగుతారా....?కళ్యాణం అయిన తరువాత అక్షింతలు వస్తాయి . కళ్యాణం కాకముందే గుళ్ళో దేవుడ్ని ప్రతిష్టించక ముందే అక్షింతలు వచ్చాయా అంటున్నాడు..10 సంవత్సరాల్లో వడ్డీలేని రుణాలు రాలేదు..కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వడ్డీలేని రుణాలు ఇచ్చాం..రాబోయే కాలంలో మహిళలు ఆర్థికంగా ఎదిగేలా చేస్తాం..2500 మహ లక్ష్మి ద్వారా మహిళలకు అందిస్తాం.మీ ఆశీర్వాదం తో ఎమ్మెల్యే అయ్యాను..మీ ఆశీర్వాదం తో రాజేందర్ రావు ఎంపి కావాలన్నారు.రాజేందర్ రావు మాజీ కరీంనగర్ ఎమ్మెల్యే జగపతి రావు కుమారుడు చదువుకున్న వ్యక్తి..చేతి గుర్తు కు ఓటు వేసి రాజేందర్ రావు ని గెలిపించండి అని అన్నారు.రాజేందర్ రావు గెలిస్తే మరింత అభివృద్ధి సాధించవచ్చు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మండల ఉపాధ్యక్షులు మాడుగుల ఏజ్రాతో పాటు పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజకవర్గ నాయకురాలు కర్ణ కంటి మంజులారెడ్డి, కోడూరి సరోజన ,అశోక్ ముఖర్జీ,ఊస కోయిల ప్రకాష్ , స్వరూప, కేతిరి లక్ష్మారెడ్డి, చాడ సత్యనారాయణ రెడ్డి, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి ,కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, గజ్జల రమేష్ ,సురేష్ లతోపాటు హైదరాబాద్ నుండి వెలిచాల రాజేందర్ రావు చిన్ననాటి బాల్య స్నేహితులు ప్రచారంలో చాడ సుధాకర్ రెడ్డి నేతృత్వంలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలత్ కవితను ఆశీర్వదించడానికి వస్తున్న

# తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోరుతూ బుధవారం నాడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్రలో భాగంగా రోడ్ షో నేపథ్యంలో మహబూబాబాబాద్ జిల్లా కేంద్రంలోని పార్లమెంట్ అభ్యర్థి మాలత్ కవిత పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలొ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత, ఎమ్మెల్సీలు సత్యవతీ రాథోడ్, తక్కెల్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బుధవారం నాడు ఏరియా అస్పత్రి నుండీ ఇందిరాగాంధీ విగ్రహం వరకూ రోడ్ షో జరుగుతుందని, తెలంగాణా కలలను సాకారం చేసిన మహనీయుడు కేసీఆర్ మహబూబాబాద్ లో రోడ్ షోలో పాల్గొని పార్లమెంట్ అభ్యర్థిని ఆశీర్వదించేందుకు వస్తున్నాడని భారాస ఎంపీ అభ్యర్థి గెలుపుకోసం ఓటువేసేందుకు మహబూబాబాద్ పార్లమెంట్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, కనుక జిల్లా భారాస శ్రేణులు, రైతు సోదరులు, జిల్లా ప్రజలకు ఇదే మా ఆహ్వానం అని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో ను పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్కాల శ్రీనివాస్ రెడ్డి, యాళ్ల మురళీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఊకంటి యాకుబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 23వ వార్డులో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే



మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్ 30,మేజర్ న్యూస్ (సూర్య): ఈరోజు మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య ఆధ్వర్యంలో గడప గడప ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రతి ఇంటి వెళ్లి తలుపు తడుతూ ఈసారి మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి బలరాం నాయక్ కి ఒక్క అవకాశం ఇచ్చి అలాగే కేంద్రంలో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా మీ యొక్క ఓటును కాంగ్రెస్ పార్టీకి వేయాల్సిందిగా అక్కడున్నటువంటి ప్రజలను కోరారు ఈ యొక్క పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు అహంకృషిలా పనిచేసే బలరాం నాయక్ కి భారీ మెజార్టీని వచ్చే విధంగా పని చేయాల్సిందిగా వారికి సూచించారు .ఈ ప్రచార కార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణ నాయకులు జిల్లా నాయకులు వార్డు కౌన్సిలర్లు మాజీ వార్డ్ కౌన్సిలర్లు ముఖ్య నాయకులు వార్డు నాయకులు తదితరులు వివిధ పార్టీల విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి ఫలితాలలో మండల టాపర్ చిట్యాల జడ్.పి.హెచ్.ఎస్

### పెద్ద వంగర కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం




పెద్ద వంగర 30సూర్య మేజర్ న్యూస్: చిట్యాల గ్రామంలో ముస్లిం మైనారిటీ కి చెందిన ఎండి రజాక్ జిపిఏ 9.3 సాధించాడు స్కూల్లో స్టూడెంట్స్ మొత్తం 23 మంది ఇద్దరు ఫెయిలయ్యారు 92% రిజల్ట్ జడ్పిహెచ్ఎస్ స్కూల్ నుండి పాఠశాల ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేశారు ఇది ఉపాధ్యాయుల కృషి మరియు తల్లిదండ్రుల కృషితోనే మంచి ప్రతిభను వెలువరించారని పేర్కొనడం జరిగింది. పెద్ద వంగర కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు ఇద్దరు విద్యార్థినిలు జిపిఏ 9.3 సిహెచ్ శ్రావణి వి నందిని రెండవ స్థానంలో ఏం సింధు ప్రథమ స్థానంలో నిలిచిన సిహెచ్ శ్రావణి విద్యార్థినికి సెంటర్ ఆఫ్ ఎక్సలెంట్స్ గురుకుల కళాశాల ములుగు సిద్దిపేటలో ఇంటర్మీడియట్‌కు ర్యాంకు సాధించడం జరిగింది గత నాలుగు సంవత్సరాలుగా 100% ఉత్తీర్ణత సాధించడం పట్ల పాఠశాల ప్రత్యేక అధికారి జి స్రవంతి మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. వడ్డే కొత్తపల్లి కొత్తపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల నందు జిపిఏ 8.7 జి శ్రీనిధి మొదటి ర్యాంకు రెండవ ర్యాంకు 8.5 జిపిఏ కే సందీప్ గత సంవత్సరం మరియు ఈ సంవత్సరం 100% రిజల్ట్ సాధించడం జరిగింది స్కూల్లో బాలురు 9 మంది బాలికలు ఆరుగురు మొత్తం 15 మంది గత రెండు సంవత్సరాల నుంచి 100% రిజలట్స్ వస్తున్నాయి. జెడ్ పి ఎస్ ఎస్ పెద్దవంగర జిపిఏ 8.8 కె శామినే ఎన్ సుమంత్ జెడ్ పి ఎస్ ఎస్ ఔతాపురం బి రాకేష్ 9.2 జెడ్ పి ఎస్ ఎస్ బొమ్మకల్ బి అక్షయ ఎయిట్ పాయింట్ త్రీ ఎం జె పి పెద్దవంగర బాయ్స్ 9.8 అదే శంకర్ మరియు ఎన్ లవకుశ కిషోర్ 9.5

## ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి మేకల సుమన్‌ను గెలిపించండి

భూపాలపల్లి రూరల్ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పార్లమెంట్ ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి మేకల సుమన్ ను గెలిపించాలని ఘనపురం మండలం ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ కుర్రి స్వామినాథన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వామినాథన్ మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రం తమసొంత జాగిరైనట్టు10 సంవత్స రాల బిఆర్ ఎస్ పార్టీ అరాచకాలు చేసిందని ,భారతరాజ్యాంగాన్ని మారుస్తామం టున్న బిజెపిని, ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలకు ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. బీసీ ఎస్సీ ,ఎస్టీల పార్టీ ధర్మ సమాజ్ పార్టీ చెప్పుల గుర్తుపై ఓటు వేసి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మేకల సుమన్ నుగెలిపించాలని కోరారు. 93శాతం ఉన్న బీసీ, ఎస్సీ ,ఎస్టీ ప్రజల పార్టీ ధర్మ సమాజ్ పార్టీ అని 7 శాతం లేనీ వెలమ,రెడ్డి ఆధిపత్య పార్టీలే బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలనీ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలు జిల్లా ప్రధాన కార్యదర్శి, కండె రవి ఉపాధ్యక్షులు కోగిల జితేందర్ ,కార్యదర్శి పోనగంటి సతీష్, చెన్నూరి నరసింహ విక్రమ్ ,సాగర్ మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# కలిసి పని చేస్తాం.. కార్యకర్తలకు అండగా ఉంటాం

వాజేడు ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని స్థానిక కాలేజ్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మరియు ఏఐసీసీ మెంబర్ మరియు తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కార్యదర్శి పొదెం వీరయ్య పాల్గొన్నారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ కార్యకర్తలను నాయకులను అందరిని కలుపుకొని వెళ్తామని ఎవరు కూడా ఎటువంటి ఇబ్బందులకు లోను కావద్దని అందరం కలిసికట్టుగా పనిచేసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపిద్దామని భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చేయడమే నా మొదటి కర్తవ్యం అని అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నని ఎఐసీసీ మెంబర్ తెలంగాణ రాష్ట్ర అటవి శాఖ కార్యదర్శి ఎమ్మెల్యే పోదెం వీరయ్యతో పని చేస్తానన్నారు. అనంతరం పొందె వీరయ్య మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో కలహాలు ఉంటాయని అలాగే మా కాంగ్రెస్ పార్టీలో కూడా అక్కడక్కడ భేదాభిప్రాయాలు ఉన్నాయని వాటిని వెంటనే చక్కబెట్టి నియోజకవర్గ అభివృద్ధికి దోహదం చేస్తామని ఎవరిని కూడా ఇబ్బందులకు గురికానివ్వకుండా చూస్తామని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న మండల అధ్యక్షుడు అలానే ఉంటాడని మండల అధ్యక్షుడు మార్పు మాత్రం ఉండదని పొదెం వీరయ్య స్పష్టం చేశారు

### ఎమ్మెల్యే పర్యటనకు ఒక వర్గం డుమ్మా

వాజేడు మండలంలో ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు మరియు పోదెం వీరయ్య



కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సమాచారం లేదంటూ కాంగ్రెస్లోని ఒక వర్గం ఆ సమావేశానికి హాజరు కాలేదు. ఈ వర్గం సమావేశానికి హాజరు కాకపోవడంతో మరోసారి కాంగ్రెస్లోని వర్గ విభేదాలు బహిర్గతమయ్యాయి మండల ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.



## మిత్రుడి కూతురికి ఆర్థిక సహాయం అందించిన తోటి మిత్రులు

చెన్నారావుపేట ఏప్రిల్ 30 (సూర్య మేజర్ న్యూస్): ఇటీవల అకాల మరణం చెందిన మిత్రుడి కూతురికి తోటి మిత్రులు ఆర్థిక సహాయాన్ని అందించారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన తడుక అనిల్ ఇటీవల అకాల మరణం చెందాడు. గత కొద్ది సంవత్సరాల క్రితం అతని భార్య కూడా చనిపోయింది. దీంతో అతని కూతురు ఏడు సంవత్సరాల చిన్నారి అనాధగా మారింది. 2006- 2007వ సంవత్సరంలో తనతో పదవ తరగతి చదివిన తోటి మిత్రులు ఆర్థిక సహాయంగా రూ. 25వే లను ఆర్థిక సహాయంగా పోస్ట్ ఆఫీసులో ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. ఫిక్స్డ్ డిపాజిట్ చేసిన పత్రాన్ని మంగళవారం అందజేశారు.తమతో చదువుకున్న మిత్రుడు తమతో లేకపోయినా తన కూతురికి ఆర్థిక సహాయం చేసినందుకు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు మాదాసి రమేష్, మండ విక్రం, తడుక రాజు, తడుక నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ మోడల్ స్కూల్‌లో ఉత్తమ ఫలితాలు



గీసుగొండ ఏప్రిల్ 30: మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని ధర్మారం విజ్ఞాన్ మోడల్ స్కూల్ లో పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాదించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి తెలిపారు. బాలినేని నవీన్ 9.5,జట్టి హరీష్ 9.5, పిసాలా అమూల్య 9.3 విద్యార్థులు ఏ గ్రేడ్ సాధించినట్లు ఆమె తెలిపారు.విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చే నాణ్యమైన విద్య అందిస్తున్నామని ఆమె పేర్కొన్నారు

## మే 2వ తేదీ నుండి వేసవి ఖోఖో శిక్షణ శిబిరం ప్రారంభం

### క్యాంప్ ఇంచార్జ్ కోట రాంబాబు



గీసుగొండ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య :డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్ అథారిటీ తెలంగాణ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కలెక్టర్ అండ్ చైర్ పర్సన్, వరంగల్ జిల్లా యూత్ స్పోర్‌ట్స్ అధికారి టీవీ ఎల్ సత్యవాణి అనుమతితో గీసు గొండ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఈనెల రెండవ తేదీ నుండి వేసవి ఖో ఖో శిక్షణ శిబిరం ప్రారంభం అవుతుందని గీసుకొండ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ మీడివెల్లి పట్టాభి తెలిపారు. మే నెల 2వ తేదీ గురువారం సాయంత్రం 4:00 గంటలకు జిల్లా క్రీడాపాధికార సంస్థ అధికారులు మరియు ప్రభుత్వ ఉన్నత అధికారులు క్రీడ సంఘాల బాధ్యుల చేతుల మీదగా వేసవి ఖో ఖో శిక్షణ శిబిరం ప్రారంభమవుతుందని ప్రభుత్వ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు కోట రాంబాబుతెలిపారు. శిక్షణ శిబిరం ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు సాయంత్రం5 గంటల నుండి 7 గంటల వరకు ఉంటుందని, క్యాంపులో పాల్గొనాలనుకునే ఖో ఖో క్రీడాకారులు పూర్తి సమాచారం కొరకు 9866639658 సెల్ నెంబర్ ను సంప్రదించగలరని క్యాంప్ఇంచార్జ్ కోచ్ కోటరాంబాబు తెలిపారు.

# ఎన్నికల ఖర్చును తప్పక నమోదు చేయాలి



## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఎన్నికల వ్యయంపై అవగాహన

మహబూబాబాద్ ప్రతినిధి, ఎప్రిల్ 30,మేజర్ న్యూస్(సూర్య): పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చును తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్, , వ్యయ పరిశీలకులు ఉమాకాంత దృపాటీ, రాం కుమార్ గోపాల్, పోలీస్ అబ్జర్వర్ చరణ్ జిత్ సింగ్ సమక్షంలో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యరులు, వారి ప్రతినిధులకు ఎన్నికల వ్యయంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అబ్జర్వర్లు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, కేంద్ర బలగాలతో చెక్ పోస్టుల వద్ద నిరంతరం 24స7 పటిష్ట బందోబస్తు నిర్వహిస్తుంటారని,సర్టిఫికేషన్ అనుమతులను నిర్థారిత సమయంలో పొందాలని, తప్పకుండా ఎన్నికలకు సంబంధించిన ప్రతీ ఖర్చు ను రిజిస్టర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు



సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్, మహబూబాబాద్ ఆర్డీఓ ఎల్.అలివేలు, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్ష ఫలితాలలో బాలురదే పై చేయి

### 369 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 334 మంది ఉత్తీర్ణత

### 35 మంది విద్యార్థులు ఫెయిల్

### మండల విద్యాశాఖాధికారిని రత్నమాల



చెన్నారావుపేట ఏప్రిల్ 30 (సూర్య మేజర్ న్యూస్): పదవతరగతి పరీక్ష ఫలితాలలో బాలురదే పై చేయి ఉన్నట్లు మండల విద్యాశాఖాధికారిని రత్నమాల మంగళవారం తెలిపారు. చెన్నారావుపేట మండలంలో పదవ తరగతి పరీక్షలను 369 మంది విద్యార్థులు రాసినట్లు తెలిపారు.ఇందులో బాలురు 205, బాలికలు 164 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడం జరిగిందన్నారు .పరీక్ష ఫలితాలలో మొత్తం 334 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.ఇందులో బాలురు 188, బాలికలు 146 మంది ఉన్నట్లు తెలిపారు. 35 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులను మోడల్ స్కూల్ నుండి ఎల్.నవ్యశ్రీ 9.7 జీపీఏ సాధించడం జరిగిందన్నారు. అలాగే ప్రైవేటు పాఠశాలల నుండి అత్యధిక మార్కులను సిద్ధార్థ పాఠశాల నుండి జి.అజయ్ 9.8 జీపీఏ సాధించడం జరిగిందన్నారు. మండలం లో పదవ తరగతిపరీక్ష ఫలితాలలో 90.51 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని భావించారని బాలురదే పై చేయి ఉన్నట్లు ఆమె తెలిపారు. మండలంలో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా ఆమె అభినందించారు.

## మణి జనరల్ యాజమాన్యం సేవలు మరువలేనివి

### బడుగు జీవులకు బాసటగా నిలుస్తున్న బచ్చలకూరి కరుణాకర్

### సైదమ్మ కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

### కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

### మిత్ర బృందం ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం



బయ్యారం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ నగర్ లో అంగన్వాడి ఆయా పనిచేస్తున్న నిరు పేద కుటుంబానికి చెందిన తుడుం సరిత (సైదమ్మ) గత నెల రోజుల క్రితం ప్రమాదవశాత్తు లారీ ఢీకొని వరంగల్ ఎంజీఎం హాస్పటల్లో చికిత్స పొందుతూ ఏప్రిల్ 20 వ తారీఖున మరణించింది. వారి మరణంతో నిరాశ్రయులైన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఈ రోజు 'బయ్యారం మిత్ర బృందం' ఆధ్వర్యంలో 'మణి జనరల్ హాస్పిటల్ యజమాని బచ్చలకూరి కర్ణాకర్ ఇల్లందు' సహకారంతో 50 బియ్యం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీ మాజీ ఎంపీటీసీ, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు, తుడుం వీరభద్రం మాట్లాడుతూ,బచ్చలకూరి కర్ణాకర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుపేద కుటుంబాలకు,తనవంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తూ ఎంతో మందికి అండగా నిలుస్తున్నారు. అందులో భాగమే ఈ రోజు బయ్యారం మండలం అంబేద్కర్ నగర్ కు చెందిన తుడుం సరిత( సైదమ్మ) కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మణి జనరల్ హాస్పిటల్ యజమాని బచ్చలకూరి కర్ణాకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోమవరపు రవి మాదిగ, మిత్ర బృందం వ్యవస్థాపకులు తుడుం రాజేష్,తుడుం రవి, పోతురాజు బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఆర్ఎస్ఐని ఘనంగా సన్మానం

### ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్

మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్ 30,మేజర్ న్యూస్ (సూర్య): నాలుగు దశాబ్దాల కాలం పాటు పోలీసు శాఖలో విధులు నిర్వహించిన, శాంతి భద్రతలు పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించి పదవి విరమణ పోందుతున్న పోలీస్ అధికారులు సేవలు నేటి తరం పోలీసులు మరువద్దని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ తెలియజేసారు. పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన ఆర్ఎస్ఐ టి. బుచ్చిరాములుని మంగళవారం నాడు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పదవీ విరమణ పోందిన పోలీస్ అధికారి ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ క్లిష్ట సమయాల్లో తమ





కుటుంబాలకు దూరంగా వుంటూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన అలనాటి పోలీస్ అధికారులు నేటి తరం పోలీస్ అధికారులకు అదర్శంగా నిలుస్తారని, పదవీ విరమణ పోందిన తరువాత కుడా సమాజం నుండి గౌరవాన్ని పోందేవారు కేవలం పోలీస్ అధికారులు మాత్రమేనని, పదవీ విరమణ అనంతరం పోలీస్ అధికారులు తప్పసనిరిగా తమ ఆరోగ్యం పట్ల శ్రద్ద కనబరచాలని, నిరంతరం వ్యాయము, యోగా సాధన చేయాలని, పదవీవిరమణ అనంతరం ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక లబ్దిని ప్రణాళికబద్దంగా పోదుపు చేసుకోంటూ కుటుంబ సభ్యులతో సంతోషకరమైన జీవితాన్ని గడపాలని ఎస్పీ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏ.ఆర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్,ఆర్.ఐ లు అనిల్ కుమార్, భాస్కర్, సోములు, సాంబశివరావు సిబ్బంది పాల్గోన్నారు.



# గీతాంజలి హై స్కూల్ మహబూబాబాద్ విద్యార్థిని విద్యార్థుల ప్రభంజనం

మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023 –24 10వ తరగతి పరీక్షల ఫలితాలు మంగళవారం నాడు విడుదల చేశారు దీనిలో భాగంగా గీతాంజలి హై స్కూల్ మహబూబాబాద్విద్యార్థిని విద్యార్థులు మొదటి సంవత్సరంలోనే చక్కటి ఫలితాలు సాధించి,100% రిజల్ట్ సాధించిని వారిలోఎస్.గిరిజ వర్మ 9.8/10, పి.అభిలాష్ 9.2/10, డి.వర్షిత 9.2/10, టీ.విగ్నేష్ 9.2/10, ఇ.జస్వంత్ 8.3/10, బి.నూతన్ 8.3/10, ఏ.సాయి వార్షిత్ 8.2/10, బి. రణధీర్ 7.8/10, సీహెచ్.నిక్షితా శ్రీ 7.5/10 జిపిఏలు లు సాధించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ డైరెక్టర్ కె. రామకృష్ణ మాట్లాడుతూ ఈ ఘన విజయంలో అత్యుత్తమ అకాడమిక్ ప్రోగ్రాం, అత్యాధునిక విద్యా విధానాలు, అధ్యాపకుల విశేష కృషి వల్ల ఈ సంచనాలను సాధించారని తెలిపారు . ఈ విజయం సాధించుటకు ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు అధ్యాపకబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



### ఇంటింటా ఎన్నికల ప్రచారం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్

తాడ్వాయి ఏప్రిల్ 30 మెజర్ న్యూస్ సూర్య: మహబూబాద్ పార్లమెంటు అభ్యర్థి బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి సోనియాగాంధీకి బహుమతిగా అందించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రం లోని ఇందిరానగర్ లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని కేంద్రంలో ప్రభుత్వం రాగానే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఇచ్చిన ప్రకారం ఉపాధి హామీ కూలీలకు 400 రూపాయలు కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని అన్నారు. ఇచ్చిన ఐదు గారెంటీలను వారికీ వివరించారు.బిజెపి, బిఆర్ఎస్ లకు ఓటు అడిగే హక్కు లేదన్నారు.రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీ లను అమలు చేసిందని పార్లమెంటు ఎన్నికలలో బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించి దేశంలో ప్రధాన మంత్రిగా రాహుల్ గాంధీ ని చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి,సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య,తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర,సింగల్ విండో డైరక్టర్ యానాల సిద్దిరెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, మండల నాయకులు సాదు చక్రపాణి,రాజిరెడ్డి,గౌనీ మధు,పిట్టల సారయ్య , కుర్రి పొషాలు,బండారి లక్మయ్య,రేగ ఆనంద్ , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మండలంలో పదవ తరగతి ఫలితాల్లో బాలురదే పైచేయి

వాజేడు ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని పదవ తరగతి ఉత్తీర్ణతలు మండల వ్యాప్తంగా బాలురే పై చెయ్యి సాధించారు మండల వ్యాప్తంగా బాలురు 57 మంది 10వ తరగతి పరీక్ష హాజరుకాగా 57 మంది ఉత్తీర్ణత సాధించారు. 72 మంది బాలికలు పరీక్షకు హాజరుకాగా 70 మంది సాధించారు. జడ్పీహెచ్ఎస్ వాజేడు నాగారంలో అప్సిబా 9.3 జీబీఏ తో జడ్.పి.హెచ్.ఎస్ ధర్మవరం విద్యార్థి గార పావని 8.2 జిపిఏతో టి డబ్ల్యూ ఎజిహెచ్ఎస్ పెద్ద గొల్లగూడెం లో పీర్ల అక్షయ 9.2జి పి ఏ తో టి డబ్ల్యూ ఏ హెచ్ ఎస్ పేరూరు లో వై. గీతా మాధురి 8.8 జిపిఏ తో కేజీబీవీ వాజేడు ఎం శరమ్య 9.2 జిపిఏ తో విద్యార్థులు ఆయా పాఠశాలలో ముందంజలో ఉన్నారు.

# దళితుడి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### దాడికి పాల్పడ్డ వారి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసును నమోదు చేయాలి

### అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి



చెన్నారావుపేట ఏప్రిల్ 30 (సూర్య మేజర్ న్యూస్): దళితుడి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలోఅంబేద్కర్ యువ జన సంఘం జిల్లా అధ్యక్షులు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాంకాల యాదగిరి మాట్లాడారు. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన దళితుడు మంద మధూకర్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మధుకర్ ను మాదిగ కులం పేరుతో దూషిస్తూ గ్రామ నడి కూడలిలోనే కాకుండా మధూకర్ ఇంటికి వెళ్లి తీవ్రంగా కొట్టడం అంటరానితనం అస్పృశ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. దళితుడి పై దాడికి పాల్పడిన ఉప్పరపల్లి గ్రామానికి చెందిన వట్టె శ్రీనివాస్ రెడ్డి, దొనకొండ కరుణాకర్ రెడ్డి, వట్టె రవికిరణ్ రెడ్డి, కట్కూరి రాజిరెడ్డిల పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసును పెట్టి కఠినంగా శిక్షించాలని ఈ కేసులో పోలీస్ అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ నర్సంపేట డివిజన్ ఇంచార్జి ఆకులపెల్లి ఉప్పలయ్య, ఉప్పరపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చిలపాక ప్రవీణ్, బొమ్మెర మహేందర్, మేకల ప్రవీణ్, మంద విష్ణు, నమిండ్ల సుమన్, బరపట్ల అఖిల్, గూడెల్లి రవి, వివిధ ప్రజా సంఘాల, కుల సంఘ పెద్ద మనుషులు పాల్గొన్నారు.




## సర్వసభ్య సమావేశానికి అధికారులు డుమ్మా

### కోరం లేక సభ వాయిదా

వాజేడు ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి అధికారులు 10 శాతం కూడా హాజరు కాకపోవడం విశేషం ఈ సమావేశానికి అధికారులు ముందస్తు సమాచారం అందించినప్పటికీ మండలంలోని అధికారులకు సమావేశానికి కూడా రావడానికి ఇబ్బందిగా మారడం దానికి గల కారణాలు తెలియ రావడం లేదు. మండలంలో ఎన్నో సర్వసభ్య సమావేశాలకు అధికారులు ముందస్తు సమాచారం అందించిన ప్రతి సమావేశానికి పూర్తి మొత్తంలో అధికారులు హాజరు కాకపోవడం అదే అదునుగా భావించిన అధికారులు ఎవరూ మమ్మల్ని ఏమీ అనరు చర్యలు తీసుకోరు అనే ఒకే ఒక ఉద్దేశంతో సమావేశానికి హాజరు కావడం లేదని బహిరంగంగానే మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు . ఈ సర్వ సభ్య సమావేశానికి అధికారులు హాజరు కాకపోవడంతో మండల వ్యాప్తంగా అభివృద్ధి కుంట పడడానికి అధికారులే కారణంగా మండల ప్రజలు భావిస్తున్నారు .అధికారులు కనుక సమావేశాలకు హాజరై సరైన నివేదికను నాయకులకు పై అధికారులకు ఇచ్చినప్పుడే మండలంలోని మరుగున పడ్డ సమస్యలకు పరిష్కారం అవుతాయని ఈ అధికారులే నిర్లక్ష్యం వహిస్తే మండలంలోని అభివృద్ధి పనులు ఎలా సాగుతాయని మండల ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు .ఇప్పటికైనా అధికారులకు నోటీసులు ఇచ్చి వారిపై తగిన చర్యలు తీసుకొని సమావేశాలకు హాజరై మండల అభివృద్ధికి పాటుపడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### తొర్రూర్ క్యాంప్ ఆఫీసులో పట్టణ గ్రామ మండల

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షులతో సమావేశం



### మామిడాల యశస్వినిరెడ్డి ఎమ్మెల్యే అధ్యక్షతన

తొర్రూర్ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గం లోని మండల పట్టణ వివిధ గ్రామ యూత్ అధ్యక్షులతో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నిర్వహించినారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం సత్తా సాటాలని మీరందరూ కష్టపడి ఎంపీ అభ్యర్థి డాక్టర్ .కడియం. కావ్య కు అఖండ మెజారిటీ అందించి సీఎం రేవంత్ రెడ్డి గారికి బహుమతిగా అందిద్దామని అన్నారు. ఎమ్మెల్యే శేశ్మీర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ టిఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టాలని రాష్ట్ర అభివృద్ధి మన కాంగ్రెస్కే సాధ్యం బిజెపి బీఆర్ఎస్ రహిత నియోజకవర్గంగా మా ప్రధాన లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి పునాది అని పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ లక్ష మెజారిటీ లక్ష్యంగా యూత్ నాయకులు సైనికుల్లా పనిచేయాలని వివిధ గ్రామ యూత్ అధ్యక్షులను ఎమ్మెల్యే యశస్వి రెడ్డి దిశా నిర్దేశం చేసిరు. కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ మతవిద్వేషాలను, రెచ్చగొడుతూ రాజ్యాంగాన్ని రద్దు చేస్తామన్న బిజెపిని అదేవిధంగా ఏడు లక్షల కోట్ల అప్పుల ఊబిలో రాష్ట్రాన్ని నాశనం చేసిన టిఆర్ఎస్ ను మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బొంద పెట్టాలని యూత్ నాయకులకు పిలుపునిచ్చారు. పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి దేశాన్ని నాశనం చేసిందని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నేటికి ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు .సర్వ మతాల అభివృద్ధి ధ్యేయంగా రిజర్వేషన్లు అమలు కోసం డాక్టర్. బి.ఆర్ .అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు బిజెపి కుట్ర చేస్తుందని విమర్శించారు మతకల్లోల తప్ప దేశ అభివృద్ధిపై బిజెపికి దృష్టి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్ వివిధ మండల అధ్యక్షులు. హరీష్, రాకేష్, ప్రవీణ్ ,మహేష్, హరికృష్ణ, రాజేష్ యాదవ్,వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## ఐలోని మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు కడియం శ్రీహరి

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్ (30) హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రం లోని సుప్రసిద్ధ ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారిని వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య తో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులతో పాటు తీర్థప్రసాదాలు వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు తోపాటు ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు పార్లమెంట్ కోఆర్డినేటర్ కుందూరు వెంకట్ రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, డాక్టర్ పులి అనిల్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగేళ్లపల్లి తిరుపతి, అబ్బిడి రాజిరెడ్డి సీనియర్ నాయకులు బండి సుధాకర్ గౌడ్, మన్నె బాబురావు, మారినేని వెంకటేశ్వర్లు, బుచ్చిరెడ్డి, రాయపురం సాంబయ్య ఐనవోలు మండల ప్రజా ప్రతినిధులు మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పదవతరగతి ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్ 30,మేజర్ న్యూస్ (సూర్య): కృష్ణ కాలనీలోని శ్రీ చైతన్య విద్యార్థిని విద్యార్థులు ఎక్స్ డి ఎస్ ఎస్ సి –2024 ఫలితాలలో ముగ్గురు విద్యార్థులు 10 జీపీఏ సాధించి మహబూబాబాద్ లోనే అత్యంత ఉత్తీర్ణత శాతం సాధించి అసాధారణ ప్రతిభ కనబరిచారు. శ్రీ చైతన్య స్కూల్ నుండి 78 మంది హాజరు అవ్వడం అందులో చాగంటి ప్రణత్ వంశీ, డి.సరయువర్మ , కొప్పుల రాం దీక్షిత్ రెడ్డి ముగ్గురికి 10 బై 10 జిపిఏ మరియు9.8 జిపిఏ ముగ్గురికి, 9.7 జిపిఏ పదిమందికి,9.5 జిపిఏ 8 మందికి, 9 జిపిఏ ఆపైన మొత్తం 47 మంది, అదేవిధంగా ఓవరాల్ జిపిఏ 9 జిపిఏ జిల్లా లోనే అత్యంత ప్రతిభ కనబరిచి విజయ దుందుభి మోగించారు. పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దాసరి మధు సత్కరించి సన్మానించారు. అదేవిధంగా ఎస్ఎస్సి ఫలితాలలో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థుల,ఉపాధ్యాయ బృందమును ప్రశంసించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతి సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సృష్టించడంలో శ్రీ చైతన్య ఎల్లప్పుడూ ముందుంటుందని దానికి ఈ ఫలితాలే నిదర్శనమని కొనియాడారు. ఇంతటి విజయాన్ని అందించిన తల్లిదండ్రులకి, ఉపాధ్యాయ బృందానికి, యాజమాన్యానికి విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ చైతన్య





యాజమాన్యం ఎల్లప్పుడూ పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడడంతో పాటుగా వారి అభివృద్ధిని, వారు ఎంచుకున్న లక్ష్యాలని చేరువ చేయడంలో తమ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య , డీజీఎం చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ లక్ష్మీనారాయణ ,పదవతరగతి ఇంచార్జ్ నాగేశ్వరావు, సి బ్యాచ్ ఇంచార్జ్ ఎస్వీఆర్ , ప్రైమరీ ఇంచార్జ్ , ప్రీ ప్రైమరీ ఇంచార్జ్, పి ఈ టి యకన్నా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని అభినందన సభను విజయవంతం చేశారు.




## 10 ఫలితాల్లో ఎంజీఎం పాఠశాల విద్యార్థుల ప్రతిభ

### 10/10 జిపిఏ సాధించిన సాయి కీర్తన

గణపురం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో చెల్పూర్ ఎంజీఎం పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపించారు. పాఠశాలలో మొత్తం 30 మంది విద్యార్థులకు గాను 10/10 జిపిఏ జి. సాయి కీర్తన, 9.8/10 జిపిఏ జి. శివప్రసాద్,ఎస్. పూజిత, బి. వర్షిత, 9.7/10 జిపిఏ జె.స్పందన,సి.హెచ్. అక్షయ,9.0 /10 జిపిఏ పైన 19 మంది విద్యార్థులు సాధించి జిల్లాలో అగ్రశ్రేణి సంస్థగా ఎంజీఎం హై స్కూల్ ను నిలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ఇంతటి అద్భుతమైన ఫలితాలు మా విద్యార్థులు సాధించడానికి కారణం వారి క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమ , అంకితభావం కలిగిన సమర్థులైన ఉపాధ్యాయులచే బోధనఎప్పటికీ వెన్నంటి ఉండే తల్లిదండ్రుల ప్రోత్సాహం, సకల సౌకర్యాలు వారికి అందించడం వల్ల జిల్లాలో మహోన్నత ఫలితాలు సాధించడం జరిగిందని హర్షం వ్యక్తం చేస్తూ, పుష్పగుచ్చంతో విద్యార్థులను అభినందిస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### గీసుగొండ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం ఇలా

గీసుగొండ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య : మండలం లోని పలు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి ఫలితాలు ఇలా ఉన్నాయి. ..జెడ్ పి ఎస్ ఎస్ ఎలుకుర్తి హవేలీ 92.31%, గంగదేవిపల్లిలో 86.67 ,గీసుగొండ 83.33 ,కొమ్మాల 85.71, మచ్చాపూర్ 88.89, శాయంపేట 71.43 , వంచనగిరి100%,మొగిలిచర్ల 89.19 , కేజీబీవీలో 89.13 , వంచనగిరి మోడల్ స్కూల్ లో 93.33 ,ధర్మారం 89% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.కాగా మొగిలిచెర్ల జెడ్ పి ఎస్ ఎస్ విద్యార్థిని భూక్య నందిని 9.5 జిపిఏ తో మండలం టాపర్ గా నిలిచారు.

## బలరాం నాయక్ గెలుపే ధ్యేయంగా శ్రమించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



కేసముద్రం, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా శ్రమించాలని మానుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని మహమూద్ పట్నం గ్రామంలో ఎమ్మెల్యే మురళి నాయక్ డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను వంద రోజుల్లో అమలుపరిచిన విషయాన్ని ప్రజలకు తెలియపరచి ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నాయకులు..

కేసముద్రం మండలం మహమూద్ పట్నం గ్రామపంచాయతీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచులు రాజేంద్ర చారి, ఎలిజాల యాకన్న, బిఆర్ఎస్ నాయకులు పెరుమాండ్ల హనుమం తరావు, వర్ధమాన కిరణ్, భోగ శంకర్ తదితరులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,మిట్టగడుపుల యాకూబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,ఎమ్మెల్యే మురళి నాయక్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారు వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షు లు అంబటి మహేందర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ నాయకులు,మండల నాయకులు పాల్గొన్నారు.



## వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

### పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన డీసీసీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి,ఎమ్మెల్యే మురళి నాయక్

కేసముద్రం,ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, కొత్తూరు గ్రామంలోని బిఆర్ఎస్, బీజేపీ,సీపీఎం పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఆయా పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,గ్రామ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,మహబూబా బాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు ప్రభాకర్, డి.ప్రభాకర్, కిరణ్, శివశంకర్,రాకేష్, కిషన్,రవి,పెద్ద వెంకన్న, తోట వెంకన్న, సురేందర్ గురువయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి,ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు, వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

## పది ఫలితాల్లో ప్రోబెల్ పాఠశాల విద్యార్థిని ప్రతిభ



గణపురం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో గణపురం మండల కేంద్రంలోని ప్రోబెల్ పాఠశాల విద్యార్థిని దుగ్యాల వైష్ణవి 10/10 జిపిఏ సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు పబ్బ శంకర్ గౌడ్, యాదగిరి గౌడ్, ల్యాదల్ల కృష్ణ గౌడ్, జగన్ రెడ్డి లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## పదవ తరగతి ఫలితాల్లో కేజీబీవీ హవా

### ముచ్చటగా మూడవసారి మురిసిన విద్యార్థులు



కన్నాయిగూడెం, ఏప్రిల్ 30(మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం రోజున వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామంలో ఉన్న కేజీబీవీ విద్యార్థినులు జిల్లాలోనే మొదటి స్థానంలో రాణించారు .కన్నాయి గూడెం మండలంలో మొదటి స్థానంతో పాటు ములుగు జిల్లాలో ఉన్న 9కేజీబీవీ పాఠశాలల్లో ముందంజలో ఉన్నట్టు హాస్టల్ నిర్వాహకులు పత్రికా ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా కుందారపు శివాని 10జీపీఏ సాధించిందన్నారు. బత్తుల హిమబిందు (9.8), దొండపల్లి నందిని(9.5), పులిసే కీర్తన (9.2),అనుకారి మధులత (9.0) ఉత్తీర్ణత సాధించారు.



# అమ్మను చూడడానికి వెళుతూ అనంత లోకాలకు...!

### కుక్క అడ్డు రావడంతో అదుపు తప్పిన ద్విచక్ర వాహనం

### రోడ్డు ప్రమాదంలో తల్లి మృతి... తనయుడికి తీవ్ర గాయాలు

### అమీనాబాద్ గ్రామంలో చోటుచేసుకున్న సంఘటన

### జల్లి గ్రామంలో అలుముకున్న విషాద ఛాయలు



చెన్నారావుపేట ఏప్రిల్ 30 (సూర్య మేజర్ న్యూస్): అమ్మను చూడడానికి వెళుతూ బైక్ అదుపుతప్పడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో కూతురు అనంత లోకాలకు వెళ్లిన సంఘటన మండలంలోని అమీనాబాద్ గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం... జల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, చెన్నారావు పేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి తన తల్లి విజయ(56) (కాంగ్రెస్ నాయకుడు స్వర్గీయ తొగరు గోవర్ధన్ రెడ్డి సతీమణి) ను మంగళవారం తెల్లవారుజామున తీసుకొని నెక్కొండ రైల్వే స్టేషన్ లో పద్మావతి ఎక్స్ ప్రెస్ రైలును ఎక్కిద్దామని వెళుతున్నాడు. అమీనాబాద్ గ్రామం వద్దకు రాగానే ద్విచక్ర వాహనానికి కుక్క ఒక్కసారిగా అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు కింద పడింది. దీంతో వెనకాల కూర్చున్న విజయ ఎగిరి కింద పడడంతో తలకు తీవ్ర గాయం అయి అక్కడికక్కడే మృతి చెందింది. ద్విచక్ర వాహనం నడుపుతున్న చెన్నారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చుట్టుపక్కల వారు గమనించి చికిత్స నిమిత్తం నర్సంపేట ఆసుపత్రికి తరలించారు. తొగరు విజయ తల్లి అనారోగ్యంతో హైదరాబాద్ లో ఉండడంతో ఆమెను చూడడం కోసం రైలు ఎక్కడానికి వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు. మృతురాలికి కుమారుడు చెన్నారెడ్డి, కూతురు చేతనలు ఉన్నారు. మృతురాలి కుమారుడు చెన్నారెడ్డి ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని నర్సంపేట పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ తెలిపారు. తొగరు విజయ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో స్వగ్రామమైన జల్లి లో విషాదఛాయలు అలుముకున్నాయి.





# పరిపాలన వైపు అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



ములుగు, సూర్య ప్రతినిధి ఏప్రిల్ 30 (మేజర్ న్యూస్): అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ ఫలాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో రైతుల రుణమాఫీ, రైతులకు వ్యవసాయ ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు, విద్యార్థులకు ఫీజు రియింబర్స్, వైద్య విధానంలో ఉన్నత ఫలాలను అందించిన ప్రభుత్వమని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఓడిపోతామని బిజెపి పార్టీ ఇప్పటికే ఓడిపోయి ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారాలు చేస్తున్నాయని వారు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో నాడు ఎన్నికలు ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రజలకు వారధిగా నిలుస్తున్నామని వారు తెలిపారు.

### ములుగు జిల్లా తరలింపు పై...

ములుగు జిల్లా సాధన కోసం ఆరోజు సబ్బండ వర్గాల ప్రజలు ఏకమై ములుగు జిల్లా ఏర్పాటు కోసం పోరాటాలు చేసి సాధించుకున్నాం అని ఈ జిల్లా పోతుంది అని ప్రతి పక్షాలు ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు. ప్రజలు వాళ్ళు చెప్పే మాటలను నమ్మద్దు అని, గత ప్రభుత్వం ములుగు జిల్లా జీవో జారీ చేసినప్పటికీ నూతన ప్రభుత్వంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో ములుగు జిల్లాకు కావలసిన విధులను నిధులను కేటాయిస్తూ నూతనంగా ఏర్పడిన మల్లంపల్లి మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందాం అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ములుగు జిల్లాను తరలిస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నారు. నాడు జిల్లా సాధన కోసం పోరాడిన క్రమంలో స్థానిక శాసన సభ్యురాలుగా గతం నుంచి కూడా జిల్లా ఏర్పాటుకు ఎనలేని కృషి పోరాటాలు చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ఏ రోజు కూడా ములుగు జిల్లాను తరలించే ఆలోచన చెయ్యలేదని వెనుకబడిన జిల్లాగా ఉన్న ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందు వెళ్తాం. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు నాయకులు తమ వైఖరిని మార్చుకొని అభివృద్ధిలో మాతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్ష మేరకు మల్లంపల్లి మండలం కోసం గెజిట్ రాగానే మండలంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ములుగు జిల్లా ఏర్పాటు పోరాటంలో నాడు రేవంత్ రెడ్డి మద్దతుగా తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేవలం రెండు రోజుల ముందు తమ యొక్క స్వలాభం కోసం ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్, మల్లంపల్లి మండలంగా ప్రకటించినప్పటికీ ఏటువంటి జీవో గాని గెజిట్ గాని లేకుండా కేవలం సభలకే పరిమితం చేసిన గత ప్రభుత్వం. రానున్న రోజుల్లో ప్రజల సౌకర్యార్థం ములుగు జిల్లా అభివృద్ధి నూతన రెవెన్యూ డివిజన్ గా ఏటూరునాగారం, నూతన మండలంలో మల్లంపల్లిని ఏర్పాటు చేసి అభివృద్ధి చేసే బాధ్యత నాది అని ఈ బాధ్యతలో ప్రభుత్వం కూడా కీలకపాత్ర పోషిస్తుంది అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి లాళ్లలోనే పార్లమెంటు ఎన్నికలు రావడం తద్వారా ఎన్నికల నియమావళికి ప్రభుత్వం లోబడి ఉండడం చేత పలు కీలక అంశాలపై ఎటువంటి నిర్ణయాలు తీసుకోలేకపోతున్నామని ఎన్నికల సమరం పూర్తి అయిన మరుక్షణమే ములుగు జిల్లాకు సంబంధించిన అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతంగం ఎవరు కూడా ఆ పువ్వులకు కానీ అనుమానాలకు గాని తాగు ఇవ్వకుండా నిష్పష్టంగా ఉండాలని కోరారు. రానున్న రోజుల్లో నాటి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఇప్పటికే రైతుబంధు దఫాలుగా వేస్తున్న క్రమంలో ప్రతిపక్ష పార్టీలు అవాకులు సేవాకుల కురిపిస్తున్నారు రానున్న ఆగస్టు నెలలో రైతు రుణమాఫీ చేసి రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని నిరూపిస్తామన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ కాబట్టి మరోసారి రైతులకు రుణమాఫీ కావాలి అంటే రైతులకు రుణాలు మళ్లీ తీసుకోని ఇవ్వాలి అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతో సాధ్యమేనని మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర రైతాంగం ప్రజానికం మాకు పట్టం కట్టారని వారు మరొకసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మండల టాపర్‌గా మోడల్ స్కూల్ విద్యార్థిని నవ్యశ్రీ



చెన్నారావుపేట ఏప్రిల్ 30 (సూర్య మెజర్ న్యూస్): మండలంలోని అమీనాబాద్ గ్రామంలోని మోడల్ స్కూల్ విద్యార్థిని పదో తరగతి పరీక్ష ఫలితాల్లో లావుడ్య నవ్య శ్రీ అనే విద్యార్థిని 9.7 జిపిఏ మార్కులు సాధించి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో టాపర్ గా నిలిచింది. అలాగే పాఠశాలలో పదో తరగతి చదివిన సౌమ్యశ్రీ 9.3, హాసిని 9.2, సిద్దు 9.0, పూజిత 9.0 జిపిఏ మార్కులతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## గ్రూప్ -1 పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన భూపాలపల్లి ఆర్డీవో



గణపురం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జూన్ 2024 లో నిర్వహించనున్న గ్రూప్ -1 ఎగ్జామ్స్ సంబంధించి మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రాన్ని భూపాలపల్లి ఆర్డీవో మంగీలాల్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. పాఠశాలను సందర్శించిన ఆర్డీవో ప్రధానోపాధ్యాయులు సుమన్ తో కలిసి పాఠశాలలోని వసతులను పరిశీలించారు.

## మండల టాపర్‌గా మామిడి ఇందు 9.5 జిపిఏ



నడికూడ, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్: పదవ తరగతి పరీక్షల ఫలితాలలో నడికూడ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న మామిడి ఇందు 9.5 జిపిఎ సాధించి మండల్ టాపర్ గా నిలిచింది. ఉన్నత పాఠశాల రాయపర్తి, కంటాత్మకూర్ లో చదివిన అక్షయ 9 జిపిఎ, వర్షిత్ కుమార్ 9 జిపిఏ సాధించి ద్వితీయ స్థానముగా, ఉన్నత పాఠశాల రాయపర్తి లో చదివిన అక్షయ 8.8 జిపిఎ సాధించి తృతీయ స్థానముగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, వేణుగోపాలస్వామి, శోభారాణి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలతో పోటీపడి మంచి జిపిఏ సాధించడానికి అహర్నిశలు కృషి చేసిన నడికూడ మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు , ఉపాధ్యాయ బృందానికి పిఆర్టియు నడికుడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కటుకొజ్వాల సతీష్, మండల శాఖ కార్యవర్గము రాష్ట్ర బాధ్యులు జిల్లా బాధ్యులు అభినందనలు , కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మండల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## 95.99 శాతం జిల్లాలో టెన్త్ ఉత్తీర్ణత రాష్ట్రంలో 10వ స్థానం

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ : పదో తరగతి ఫలితాల్లో హనుమకొండ జిల్లా 10వ స్థానంలో నిలిచింది. జిల్లాలో 95 .99 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలో 10 స్థానంలో నిలిచింది. జిల్లాలో మొత్తం 12020 మంది విద్యార్థులు హాజరవగా 115 38 మంది విద్యార్థులు పాస్ అయినారు. 482 మంది విద్యార్థులు ఫెయిల్ అయినారు. టెన్త్ ఉత్తీర్ణత హనుమకొండ జిల్లా 95.99 శాతం ఉత్తీర్ణతో 10వ స్థానం లో నిలిచి గత సంవత్సరం కన్నా కొంత స్థానాన్ని మెరుగు పరుచుకుందని అధికారు లు తెలిపారు. మంచి ఫలితాలు రావడం పట్ల జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా విద్యాశాఖా ధికారి డాక్టర్ అబ్దుల్ హై ని , ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ డి. చలపతి రావు ని ప్రత్యేకంగా అభినందించారు.

## ఎస్ఎస్‌సి ఫలితాలలో శారదా విజయ ప్రభంజనం



పరకాల, ఏప్రిల్ 30, పదవ తరగతి ఫలితాలలో పరకాల పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన శారదా విద్యాలయం విద్యార్థులు విజయ భేరి మోగించారు. ఎస్ఎస్‌సి 2024 ఫలితాలతో శారదా విద్యాలయం విద్యార్థులు విజయ పథకాన్ని ఎగుర వేశారు. విజయ పరంపర ప్రవాహంలో పట్టణంలోనే ప్రథమ స్థానంలో నిలిచి 100కు 100 శాతం ఉత్తర్ణీత సాధించి శారదా విద్యాలయం సక్సెస్ కు మారుపేరుగా నిలిచింది. ఇందుకు గాను 10/10 జిపిగా సాధించిన విద్యార్థిని బి. శీతల్, 9,8 జిపిఏ సాధించిన విద్యార్థులు 5 గురు, 9,7 జిపిఏ 8 మంది, 9.5 జిపిఏ 10 మంది , 9,0 అ పైన జిపిఏ సాధించిన విద్యార్థిని విద్యార్థులు 60 మందికి పైగా ఉన్నారని శారదా విద్యాలయ ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణ తెలిపారు. విద్యా రంగంలో విజయ సాధ న కు ముందు అడుగు శారదా విద్యా లయం అని నిరూపించారు. విద్యార్థిని విద్యార్థులను శారదా విద్యాలయ ప్రిన్సిపాల్ మర్క సత్యనారాయణ ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులను అభినందించారు.

# కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి



వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: లోక్ సభ ఎన్నికలను పుర కస్కరించుకొని మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పొదేం వీరయ్య ఇద్దరూ కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహింవారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కు ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీ పత్రాలను అందజేస్తూ స్థానిక మసీదు వీధిలో ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ..దేశంలో మార్పు రావాలంటే కాంగ్రెస్తోనే సాధ్యమన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ను బలపరచాలని కోరారు.ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దా నాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నామని, ఇక దేశంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకుంటే మంచిది అన్నారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తోందని, ఇందిరమ్మ రాజ్యం నెలకొలిపి తెరుతామణి ఇక మోడీ ఇంటికి పోవడం ఖాయమని ఆయన అన్నారు. నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేసి మండలంలో మంచి మెజారిటీ తీసుకురావాలని కోరారు.ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు నియోజకవర్గ కోఆర్డినేటర్ నలుపు దుర్గాప్రసాద్ , కోఆర్డినేటర్ నున్న రామకృష్ణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎసి సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్.కె



రసూల్ , యశోద రాంబాబు , రౌతు నరసింహారావు , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ వెంకటాపురం పిఏసిఎస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు జడ్పీటీసీ పాయం వెంకటరమణ భద్రాచలం బీబ్లకు అధ్యక్షులు చిడెం సాంబశివరావు సీనియర్ నాయకులు మన్యం సునీల్ రమేష్ క్రాంతి రవి కాంగ్రెస్ నాయకులు వాసిరెడ్డి సాంబశివరావు , కోళ్లపూడి వరుణ్ , శేషు , తోటమళ్ళ సుధాకర్ , బసవరాజు కాపుల శ్రీను , మైనారిటీ సెల్ అలీమ్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి ఫలితాలలో మహబూబాబాద్ జిల్లాకి 12వ స్థానం



మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 30, మేజర్ న్యూస్ (సూర్య): మార్చి ఏప్రిల్ లో జరిగిన ఎస్ఎస్సి పరీక్షలు ఫలితాలు మంగళవారం నాడు వెల్లడి కావడం జరిగినదని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పి రామారావు మాట్లాడుతూ నేడు వెలువడిన ఫలితాలలో మహబూబాబాద్ జిల్లా 12వ స్థానంలో నిలిచిందని 94.62% వచ్చిందని తెలిపారు మొత్తము బాలురు 4,262 పరీక్షలకు హాజరు కాగా 3998 ఉత్తీర్ణులు కావడం జరిగిందని పాస్ పర్సంటేజ్ 93.81% అలాగే బాలికలు 3,916 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 3,740 విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం జరిగినది పాస్ పర్సంటేజ్ 95.51% జిల్లాలో మొత్తం విద్యార్థులు 8,178 పరీక్షలకు హాజరైతే 7,738 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని జిల్లా పాస్ పర్సంటేజ్ 94.62% అలాగే 100% ఫలితాలు సాధించిన పాఠశాలలు 35, కేజీబీవీ నుండి 7, జడ్పీ 26, టిఎస్ఎంఎస్ 02, 10/10 సాధించిన పాఠశాలలు మొత్తం 36 కాగా బీసీ వెల్ఫేర్ 04, టిఎస్ ఎంఎస్ 05, ప్రవేట్ 22, రెసిడెన్షియల్ మైనారిటీ 02, సోషల్ వెల్ఫేర్ 01, ట్రైబల్ వెల్ఫేర్ 01, జిల్లా పరిషత్ 01, పాఠశాల 10/10 సాధించాయని తెలిపారు మంచి ఫలితాలను సాధించిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి అభినందనలు తెలిపారు.

### రీకౌంటింగ్ కోసం వివరాలు

ఎవరైనా రేకౌంటు చేయించుకోదలచిన వారు ప్రతి సబ్జెక్టుకు 500 రూపాయలు చాలానా తీసి హెడ్ ఆఫ్ ఎకౌంట్ గవర్నమెంట్ ట్రెజరీ లో చాలా ని తీసి ఈ క్రింది అడ్రస్కు పంపవలెను బై హ్యాండ్ లేదా బై పోస్ట్ టు ది డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ తెలంగాణ హైదరాబాద్ పంపవలెను అన్నారు.

### రీ వెరిఫికేషన్ కోసం వివరాలు

ఎవరైనా రీ వెరిఫికేషన్ చేయదలచుకున్నవారు అప్లికేషన్లు ఆన్లైన్లో అప్లోడ్ చేసుకుని ప్రధానోపాధ్యాయుల ద్వారా విద్యాశాఖ కార్యాలయంలో ప్రతి సబ్జెక్టుకు రూపాయలు 1000 పరీక్షల హెడ్ ఆఫ్ ఎకౌంటుకు చెల్లించవలెను ఇట్టి దరఖాస్తులను జిల్లా కార్యాలయంలో సమర్పించవలెనన్నారు.

### అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షల వివరాలు

పరీక్షలు 03-06-2024 నుండి13-04-2024 వరకు ఉదయం 9.30 అఱు నుండి 12.30 ఇఱు వరకు నిర్వహించబడునున్నారు. ఫీజు చెల్లించు తేదీ చివరి తేదీ 16-05-2024 వరకు ప్రధానోపాధ్యాయులు బ్యాంకులో చెల్లించు 17-05-2024 వరకు ఎన్ ఆర్ సి జిల్లా కార్యాలయంలో సమర్పించి తేదీ 20-05-2024 వరకు లేట్ ఫీజు రూపాయలు 50 ల తో పరీక్షలు జరిగే తేదీకి రెండు రోజులకు ముందు వరకు ఫీజు చెల్లించవచ్చు అన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులు

**తల్లిదండ్రులు ప్రభుత్వం పాఠశాలకె పిల్లల్ని పంపించండి**

**మండల నోడల్ అధికారి చరణ్ సింగ్**

ఖానాపూర్ ఏప్రిల్ 30,సూర్య న్యూస్ ; ఖానాపూర్ మండల జడ్పిఎస్ఎస్ ధర్మరావు పేట పాఠశాల విద్యార్థిని, గడ్డం అంజలి, మరియు బుదరావుపేట మోడల్ పాఠశాల విద్యార్థి కె ఉమేష్ పదవ తరగతి ఫలితాలలో 9.5 జిపిఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మండల నోడల్ అధికారి చరణ్ సింగ్ విద్యార్థులను సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ని అభినందించారు.అదే విదంగా తెలుగు, సాంఘీక సబ్జెక్టులలో అత్యధికంగా 10/10 జిపిఏ సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులు అశోక్, అరుణ మేడంను మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను మండల నోడల్ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చరణ్ సింగ్ అభినందించారు. అలాగే మండలం రెండో టాపర్గా అశోక్ నగర్ కస్తూరిబా పాఠశాల విద్యార్థిని బి.జాన్సీ ,9.3 అ పాఠశాలలో మొదటి ర్యాంక్, జడ్పిఎస్ఎస్ అశోక్ నగర్ లో 9.2 జిపిఏ బి.స్ఫూర్తి పాఠశాల మొదటి ర్యాంక్ సాదించారు అ యెక్క పాఠశాల ప్రిన్సిపాల్స్ విద్యార్థులను అభినందనలు తెలిపారు.

## ఫలితాల్లో ' ప్రగతి ' హై స్కూల్

**9.8 జిపిఏ తో మండలం టాప్**

**విద్యార్థుల శ్రమ, ఉపాధ్యాయుల కృషి తోనే మెరుగైన ఫలితాలు**

**కరస్పాండెంట్ చింతం శ్రీనివాస్**



గీసుగొండ ఏప్రిల్ 30 ,మేజర్ న్యూస్ సూర్య : నిన్న విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో గీసు గొండ మండలం లోని మచ్చపూర్ ప్రగతి హై స్కూల్ ప్రభంజనం సృష్టించింది.9.8 జి పి ఏ తో నల్లపు వికాస్ మండలం టాపర్ గా నిలవడం తో పాటు ,99% ఉత్తమ ఫలితాలు,ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చింతం శ్రీనివాస్ తెలిపారు.డిజిటల్ తరగతులు, అనుభవజ్ఞులైన ఉపాద్యాయుల కృషి,విద్యార్థుల శ్రమ తో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ నేతాజీ పాఠశాల విద్యార్థులు



గణపురం ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని బస్వ రాజుపల్లి గ్రామంలోని శ్రీ నేతాజీ పాఠశాల లోని విద్యార్థులు మం గళవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు. విడుదలైన ఫలితాలు పాఠశాలకు చెందిన బాపని కీర్తి ప్రియ 10/10 జీపీఏ, మడికొండ సుష్మ శ్రీ, మార్త శ్రీజ 9.8, అంబటి ప్రవీణ్ కుమార్ ,9.5, ఎజ్జిగిరి శ్రీవాణి 9.2, ఎంబడి ప్రణవి 9.0 అత్యధిక జీపీఏ లతో విజయకేతనం ఎగరవేశారు. ఈ అఖండ విజయాన్ని కారకులైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఉడుతసాంబయ్య అభినందించారు. పాఠశాల అభివృద్ధిలో తోడ్పాటు అందించిన తల్లిదండ్రులను, ఉపాధ్యాయ ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కడియం కావ్యను గెలిపించుకోవాలి



స్టేషన్ ఘనపూర్,ఏప్రిల్ 30,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని జిల్లా నాయకులు భేతి జేపాల్ రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని తాటికొండ గ్రామ శివారున యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి అతిధులుగా పీఏసీ ఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మార్క శ్రీనివాస్,తూటి నర్సింహారెడ్డి హాజరుకాగా ముఖ్య అతిధిగా భేతి జేపాల్ రెడ్డిముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపు మేరకు కార్యకర్తలంతా ఒక్కటై వారం రోజులు కష్టపడి పని చేసి తాటికొండ గ్రామంలో 1000 ఓట్ల మెజారిటీ తీసుకురావాలన్నారు.కార్య కార్యకర్తలకు ఎటువంటి సమస్య వచ్చిన ఎమ్మెల్యే సహకారంతో వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుని అప్పుల పాలు చేశారని పేర్కొన్నారు. గతంలో జరిగిన పరిణామాలను ప్రక్కన బెట్టి ప్రస్తుతం ప్రతి కార్యకర్త కడియంకావ్య గెలుపుకై కంకణ బద్ధులై ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ఉంచుతారని ఎమ్మెల్యే కడియం సహకారంతో నియోజకవర్గాన్ని, గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటప్రకారం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్న పథకాలను గడప గడపకు చేరే విధంగా ప్రచారం చేయాలని కోరారు.ఏది ఏమైనా ఎంపీ అభ్యర్థి కడియం కావ్య రెండు లక్షల మెజారీటితో గెలుపొందడం ఖాయమన్నారు. గ్రామంలోమే 2 నుంచి ఇంటింటికి బొట్టు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భేతి రత్నాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కుసుమ రమేష్ మాజీ సర్పంచ్ గోవిందు ఆనందం,నరేంగల చేరాలు చోక్కం రాములు,మారపాక బాబు,కొమురయ్య, దేవయ్య,వేణుముద్దల సుదర్శన్ రెడ్డి, కరుణాకర్,వక్కల రాజు,దూదిపాల యాదవరెడ్డి,సత్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌ను ఇక తరమాల్సిందే

### పదేళ్ల అభివృద్ధిని,సంక్షేమాన్ని వంద రోజుల్లో సమాధి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, ఏప్రిల్ 30 మేజర్ న్యూస్: మోసపూరిత హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ప్రజల గోసకు కారణమైన ఈ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతు తెలుపాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం నియోజకవర్గంలోని పరకాల మండలం కామారెడ్డిపల్లి, అలియాబాద్ ,పోచారం, వెల్లంపల్లి, మల్లక్కపేట,వెంకటాపూర్, హైబోతు పల్లి, లక్ష్మీపురం,పైడిపల్లి,నాగారం గ్రామాలలలో బిఆర్ఎస్ పార్టీ కార్యక ర్తలతో గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించామన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆకలి చావులు, ఆత్మహత్యలు పెరిగాయని చెప్పారు. ప్రజలు ఉపాధి కోసం మళ్లీ విదేశాల బాట పట్టాల్సి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్ గారిదన్నారు. కానీ కాంగ్రెస్ సర్కార్లో పచ్చని పంటలతో కళకళలాడే భూములు బీడుగా మారాయని పేర్కొన్నారు. పదేండ్లు అద్భుతంగా నిర్మించిన తెలంగాణను మూడు నెలల్లోనే కుప్పకూల్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మోస పూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను తరిమేయాలంటే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపాలని ప్రజలను కోరారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. కాంగ్రెస్,బిజెపి పార్టీలు రెండు ఒకటేనని ఆ పార్టీలకు ఓటువేసి ప్రజలు మళ్లీ మోసపోవద్దని సూచించారు. వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ను అత్యధిక మెజారిటితో గెలిపించుకొని కేసీఆర్ కి కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సిలివేరు మొగిలి, మండల అధ్యక్షులు,వైస్ ఎంపిపి చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి, మేడిపెల్లి శోభన్, కోరే రమేష్, గురిజపల్లి ప్రకాష్ రావు, ఆముదాలపల్లి అశోక్ గౌడ్,ఎంపిటిసిలు,మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు ,నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రాజయ్య స్వలాభం కొరకు పని చేశారు

### నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కనకం రమేష్



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 30,మేజర్ న్యూస్(సూర్య): ఎస్సీ ,ఎస్టీలకు, మైనారిటీలకు న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కనకం రమేష్ అన్నారు.మంగళవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలోరమేష్ మాట్లాడారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి గతంలో మంత్రిగా,ఉప ముఖ్యమంత్రి గా,ఎమ్మెల్సీగా పని చేసినప్పుడు ఆయన కులం ప్రస్తావన తీసుకుని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఇప్పుడు తన రాజకీయ లబ్ది కోసం కడియం శ్రీహరి కులం గురుంచి మాట్లాడడం సిగ్గు చేటన్నారు. రాజయ్య గతంలో తన స్వప్రయోజనాల గురించి మాత్రమే పని చేశారని నియోజకవర్గ అభివృద్ధి గురించి ఏమాత్రం పని చేయలేదని విమర్శించారు.కడియం హయాంలో నియోజవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని ఇప్పటికి ఎక్కడ చూసినా ఆయన చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందన్నారు.ఆయన వారసురాలైన కడియం కావ్య కడియం ఫౌండేషన్ పేరుతో కరోన సమయంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని పేర్కొన్నారు. తండ్రి బాటలో నడుస్తూ ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో రాజకీయాలకు రావడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరంఅన్నిగ్రామాల్లోని ప్రతి ఇంటి గడపగడపకు జోరుగా ప్రచారం చేసికాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్దిగా బరిలో ఉన్న కడియం కావ్యను అధిక మెజారితో గెలిపించుకోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుందూరు వెంకట్ రెడ్డి, గాండ్ల మల్లికార్జున్, చింత జాకోబ్,నీరటి ప్రభాకర్,సున్నం యాదగిరి,చింత జోసఫ్,బాస్కుల ఎల్లయ్య,గద్దె అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 10 జిపిఎ సాధించిన కీర్త్



పరకాల, మే 30, మేజర్ న్యూస్: పరకాల కు చెందిన పోచంపల్లి కీర్త్ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చూపి 10 జిపిఏ సాధించాడు. కరీంనగర్ జిల్లా లోని సాంఘిక సంక్షేమ ప్రతిభ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదివిన కీర్త్ అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. కాగా 10 జిపిఏ సాధించిన కీర్త్ ను తల్లిదండ్రులు రాజ్ కుమార్ ప్రియాంక, ఉపాధ్యాయులు అభినందించారు.

# తొగరు చెన్నారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

### తొగరు విజయ మృతదేహం వద్ద నివాళులు



చెన్నారావుపేట ఏప్రిల్ 30 (సూర్య మేజర్ న్యూస్): కాంగ్రెస్ మండల నాయకులు, చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డిని మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. జల్లి గ్రామానికి చెందిన తొగరు చెన్నారెడ్డి తల్లి, (కాంగ్రెస్ నాయకులు, దివంగత తొగరు గోవర్ధన్ రెడ్డి సతీమణి) విజయ(56) మంగళవారం తెల్లవారుజామున అమీనాబాద్ గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. అలాగే తొగరు చెన్నారెడ్డి తీవ్ర గాయాల పాలయ్యాడు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి స్వ గృహానికి చేరుకొని తొగరు విజయ మృతదేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన చెన్నారెడ్డిని, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షులు, ఎంపీపీ, వర్కింగ్ ప్రెసిడెంట్ లు, ఎంపీటీసీలు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల నాయకులు, జల్లి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.